www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** గోడౌన్‌లోని భౌతిక స్టాక్ కు మరియు రికార్డుల్లో ఉన్న నిల్వలకు సరిపోలిక ఉందా లేదా అని రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. నాణ్యత లేని బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సరఫరా చేయకూడదని హెచ్చరించారు.గోడౌన్‌లలో సరుకులు పాడవకుండా ఉండేందుకు తగిన గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని, తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎంఎల్ఎస్ పాయింట్ నుండి రేషన్ దుకాణాలకు సరుకులను తరలించే వాహనాల వివరాలను, సమయపాలనను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా సరుకుల పక్కదారి పట్టకుండా కఠిన నిఘా ఉంచాలని సూచించారు.తమకు రావలసిన కూలీ , లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీల చెల్లింపులు, మరియు గోడౌన్‌లో కనీస సౌకర్యాల కల్పన గురించి హమాలీలు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, "హమాలీల సమస్యలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన క్లియర్ చేయిస్తాను" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణా) ద్వారా పేదలకు అందే నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకతను పెంచడం మరియు అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం తహశీల్దార్ దేవరాజు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ (ఐ), ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని అనుమతులతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం

**- నిరాధార ఆరోపణలతో పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారు..**

**- బీఎస్‌పీఎల్ ప్రతినిధులు మెకా సుందరయ్య**

**అనంతపురం,జూన్19.అక్షర టైమ్స్:** 1987లో స్థాపించబడిన బీఎస్‌పీఎల్ సంస్థ తమ కార్యకలాపాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, న్యాయస్థాన మార్గదర్శకాల ప్రకారమే కొనసాగుతున్నాయని సంస్థ ప్రతినిధులు మేక సుందరయ్య స్పష్టం చేశారు. సుమారు 30 హెక్టార్ల లీజు భూమిలో అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్--100 ప్రకారం డంపింగ్ స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నామని వెల్లడించారు. సర్వే నంబర్--26లో ఉన్న చెక్‌డ్యాం బఫర్ జోన్‌ను పరిగణనలోకి తీసుకుని మిగిలిన సుమారు 3.40 ఎకరాల భూమిని ప్రభుత్వం లీజుకు కేటాయించిందన్నారు. సంబంధిత శాఖలకు రుసుములు చెల్లించి, అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే కార్యకలాపాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఆ భూమిలో ఎలాంటి ఖనిజాలు లేవని, శాఖల మార్గదర్శకాల మేరకు కార్యాలయం, షెడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశామని వివరించారు. స్థానికుల సూచనల మేరకు నిర్మాణాలను మరింత దూరంలో చేపట్టినట్లు తెలిపారు. సహజ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, తమ పరిధిలోకి వచ్చే నీటిని చెక్‌డ్యాంకు



మళ్లిస్తున్నామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ సంస్థ నుంచి కూడా అవసరమైన అనుమతులు, ధ్రువీకరణలు పొందినట్లు తెలిపారు. అయితే కొంతమంది నాయకులు రామాంజినేయులు, త్రిలోక్ నాయుడు నిరాధార ఆరోపణలు చేస్తూ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. డబ్బు డిమాండ్ చేయడం లేదా భూమిని అధిక ధరకు కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. 1987 నుంచి తమ సంస్థ స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించలేదని, రైతులకు వాస్తవంగా ఏ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని బీఎస్‌పీఎల్ ప్రతినిధులు మేక సుందరయ్య మీడియా సమావేశంలో తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రజలతో కలిసి ఓటు హక్కు పరిరక్షణకు ముందడుగు

**కోటిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**

**ముదిగుబ్బ,జూన్19.అక్షర టైమ్స్:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి పంచాయతీ పరిధిలోని కోటిరెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన



పేరు సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, పటిష్టంగా రూపొందించడం ఎన్నికల సంఘం లక్ష్యమని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యానికి ఓటరే పునాది అని, ప్రతి ఓటు విలువైనదని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నంబర్--3 ఇన్‌చార్జి చినగాని నరసింహా యాదవ్, బూత్ కన్వీనర్ లక్ష్మీపతి, సీనియర్ నాయకులు వెంకట శివారెడ్డి, లక్ష్మణ్ కుమార్ నాయక్, ప్రసాద్, ఆదెన్న, సమాచార సాంకేతిక విభాగం మండల ఉపాధ్యక్షుడు గోపీనాథ్ యాదవ్, కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, పంచాయతీ స్థాయి అధికారులు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయం

**- ధర్మవరంలో 'ఒక నెల -- ఒక్క నియోజకవర్గం నాలుగు పర్యటనలు' కార్యక్రమం విజయవంతం**

**- అక్కడికక్కడే పరిష్కారమైన పలు భూ సమస్యలు ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే, సక్రమంగా పరిష్కరించడమే లక్ష్యంగా చేపట్టిన విశిష్ట వ్యవస్థీకృత కార్యక్రమం "ఒక నెల -- ఒక్క నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు"ఈరోజు ధర్మవరం కేంద్రంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయం నందు ఈ ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇందులో మొత్తం 72 అర్జీలు నమోదయ్యాయి. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నేరుగా తరలివచ్చి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు మరియు ఇతర ప్రజా ఫిర్యాదులను ఎటువంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అక్కడికక్కడే పరిష్కరించడం పట్ల ధర్మవరం ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తాయని వారు కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పలు భూ సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు ఉపశమనం కలిగించారు. అందులో ముఖ్యమైన లబ్ధిదారుల వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

1. బత్తలపల్లి మండలము ముష్టూరు గ్రామమునకు సంబంధించిన ఎమ్. పార్వతమ్మ (భర్త: లక్ష్మీనారాయణ) సర్వే నెం. 128-3 విస్తీర్ణము: 4.35 ఎకరాల భూమికి ఎన్వోసి మంజూరైనందున సెక్షన్ 22ఏ భూముల జాబితా నుంచి తొలగించి భూమి స్వభావంను డి - పట్టా నుంచి పట్టాగా సవరణ చేసి రైతుకు క్రయ విక్రయాలు జరిపే వెసులుబాటు కల్పించడం జరిగింది.

2. బత్తలపల్లి మండలము ముష్టూరు గ్రామమునకు సంబంధించిన శ్రీ ఎమ్. కృష్ణమూర్తి (తండ్రి: లక్ష్మన్న) సర్వే నెం. 128-1 విస్తీర్ణము: 3.15 ఎకరాల మరియు 1.20 ఎకరాల భూమికి చీజ మంజూరైనందున సెక్షన్ 22ఏ భూముల జాబితా నుంచి తొలగించి భూమి స్వభావంను డి - పట్టా నుంచి పట్టాగా సవరణ చేసి రైతుకు క్రయ విక్రయాలు జరిపే వెసులుబాటు కల్పించడం జరిగింది.

3. తాడిమర్రి మండలము పెద్దకోట్ల గ్రామమునకు సంబంధించిన శ్రీ తోట్లి లక్ష్మీనారాయణ (తండ్రి: లింగప్ప) సర్వే నెం. 218-జ విస్తీర్ణము: 4.34 ఎకరాల భూమికి ఎన్వోసి మంజూరైనందున సెక్షన్ 22ఏ భూముల జాబితా నుంచి తొలగించి భూమి స్వభావంను డి - పట్టా నుంచి పట్టాగా సవరణ చేసి రైతుకు క్రయ విక్రయాలు జరిపే వెసులుబాటు కల్పించడం జరిగింది.

4. ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామానికి సంబంధించి అంబటి హరినాథ్ గుప్తా (తండ్రి: నాగభూషణం గుప్తా) ఒ మరో 124 మంది సర్వే నంబరు 905-ఏ విస్తీర్ణం 3.28 ఎకరాలలో నివాసగృహాలు గల యజమానులు నిషేధిత భూముల జాబితా (గ్రాతీశీష్ట్రఅఎఈవఎాతీశీజూవతీఅవం శ్రీఅర్) నుండి సదరు భూమిని తొలగించడం ద్వారా దశాబ్దాల దీర్ఘకాలిక సమస్యను పరిష్కారం చూపినందుకు దాదాపు 50 మంది గృహాల యజమానులు






హాజరయ్యి హర్షం వ్యక్తం చేసి రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పరిటాల శ్రీరామ్, ధర్మవరం ఇన్‌చార్జ్ ఆర్డీఓ సువర్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, తహసీల్దార్ దేవరాజ్, డివిజన్ మరియు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం భద్రతా కేంద్రం (గోడౌన్) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్






**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల, వీవీప్యాట్ భద్రతా కేంద్రాన్ని (గోడౌన్‌ను) జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ గారు అకస్మికంగా తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకునిర్వహించాల్సిన సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన ఈ పరిశీలన చేపట్టారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను, సీసీటీవీ కెమెరాల నిరంతర నిఘాను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. లాగ్ బుక్కులను, సెక్యూరిటీ గార్డుల హాజరును తనిఖీ చేశారు.ఈవీఎం గోడౌన్ తెరిచే సమయాల్లో పాటించాల్సిన ప్రోటోకాల్స్, లోపల ఉన్న ఈవీఎంలు, వీవీప్యాట్‌ల సంఖ్యకు సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గోడౌన్ లోపల తేమ చేరకుండా, వైరింగ్ పక్కాగా ఉండేలా చూసుకోవాలని, ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఫైర్ ఎక్స్‌టింగిషర్లను (అగ్నిమాపక పరికరాలను) సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మరియు ఇతర రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తిలో అధిక దిగుబడి సాధనే ప్రభుత్వ లక్షణం




**పామిడి,జూన్19.అక్షర టైమ్స్:** మండలంలోని గజరాంపల్లి గ్రామంలో కాపాస్ కాంతి పథకంలో భాగంగా పత్తిలో అధిక దిగుబడుల సాధన లక్ష్యంగా అమలు చేస్తున్న హైడెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్ డిపిఎస్) క్రింద చేపట్టిన విత్తనాలు విత్తే కార్యక్రమాన్ని గుత్తి ఏ డి ఏ వెంకటరమణ మరియు పామిడి మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. హెచ్ డి పిఎస్ విధానంలో మొక్కకు మొక్కకు మధ్య 15 సెంటీమీటర్లు, మరియు సాలుకు సాలుకు 90 సెంటీమీటర్లు ఉండాలని సూచించారు. ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణం నందు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ప్రతిరోజు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి

**గుంతకల్,జూన్19.అక్షర టైమ్స్:- ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణం నందు శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ పరిశీలిస్తున్న మున్సిపాల్ కమిషనర్ లక్ష్మీదేవి క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ., ఉదయం మరియు మధ్యాహ్నం రాత్రి సమయంలో



భోజనం ప్రజలకు అందరికీ అందుబాటులో పరిశుభ్రంగా ఉండాలని తెలియజేశారు అలాగే ప్రజలకి భోజనం మరియు త్రాగడానికి నీళ్లు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు అది మన అందరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది మరియు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నేత్రుత్వంలో అభివృద్ధి పనుల్లో రాష్ట్రం దూసుకుపోతుంది: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్,జూన్19.అక్షర టైమ్స్:- ప్రతినిధి గుమ్మనూరు హరి:** అనంతపురం పట్టణం నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఇన్చార్జి మంత్రి టి జి భరత్ మరియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రెండేళ్లు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో మన ముఖ్యమంత్రి పెద్దాయన నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అందుకు ఉదాహరణ ఎన్నో రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఒక పెద్ద అన్నలాగా సహాయపడ్డారని అదేవిధంగా రెండేళ్ల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన మన పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే మూడు సంవత్సరాల్లో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తారని మరొకసారి కూడా మన పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రిని చేసుకుందామని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్, ఎమ్మెల్యేలు, అధికార ప్రతినిధులు, ఎంపీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను వేగవంతం చేయాలి: జేసీ

**పెద్దవడుగూరు,జూన్19.అక్షర టైమ్స్:** గ్రామాల్లో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేయా లని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఆదేశించారు. శుక్రవారం పెద్దవడుగూరు మండలంలోని అప్పేచెర్ల గ్రామంలో జరుగుతున్న రీ సర్వే తీరును పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో చేపట్టే రీ సర్వేకు ముందుగా రైతులకు సమాచారం అందించాలన్నారు. వారి సమక్షంలో పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు. సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తాసిల్దార్ ఉషారాణి వీఆర్వో రైతులు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల అధికారులు సంస్థ సభ్యులు విత్తన గుళికలతో ఎల్లోనివో పరిస్థితులను అధిగమించి పంట దిగుబడి సాధిస్తాం





**గాండ్లపెంట,జూన్19.అక్షర టైమ్స్:** రైతు విత్తన గుళికలను ఉపయోగించి ఎల్లోనివో పరిస్థితులను అధిగమించి పంట దిగుబడి సాధించవచ్చు అని ఏవో షాదాబ్బి పేర్కొన్నారు ఎల్లోనివో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా పడే అవకాశం ఉంది రైతు పంటలు సాగు చేసే నష్టపోకుండా ఉండేలా విత్తన గుళికల ద్వారా సాగు చేసే పంటలు ఆశజనాకంగా అధిక దిగుబడి సాధించవచ్చుననీ తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని కోటపల్లి గ్రామాల్లో రైతు చంద్ర పొలంలో గుళికల ద్వారా ఐదు రకాల విత్తనాలు సాగు చేసే రైతులు వాహన కల్పించారు ఎంపీడీవో పద్ధతి ద్వారా 30 రకాల విత్తనాలను సాగు చేసుకోవచ్చని తెలిపారు భూమి పచ్చదనంతో కప్పి ఉండటంవల్ల భూమిలో తేమ శాతం తగ్గకుండా ఉండి సాధారణ దిగుబడి సాధించవచ్చుననీ తెలియజేశారు విత్తన గు ళికల తయారీని సిఎన్ఎఫ్ సంస్థ సభ్యులు ప్రత్యేకంగా రైతులకు ప్రదర్శనగా చూపించారు ద్రవ జీవామృతం తో విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం బంక మన్ను బూడిదలను కలిసి విత్తన గుళికలు తయారు చేసే రైతులు వీడు బొమ్మలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చుననీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోహన్ కృష్ణ తహసిల్దార్ నరసింహులు ఎంపీడీవో రామకృష్ణ పశువైతది గారి చెన్నకేశవలు ఏపీవో చంద్రశేఖర్ సిఎన్ఎఫ్ సంస్థ సభ్యులు దామోదర్ రెడ్డి అలిపిర సుధాకర్ రెడ్డి వెలుగు రెవెన్యూ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# అంతర్‌రాష్ట్ర గజదొంగతో పాటు మరో ముగ్గురు అరెస్ట్

- 16 కేసులలో రికవరీ సొత్తు..
- రూ.14.50 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం..
- ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన రూ.17 లక్షల విలువచేసే 13 తులాల రసీదులు స్వాధీనం
- 25 ఏళ్లుగా చోరీలకు పాల్పడుతున్న నేరస్థుడిని పట్టుకున్న శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు
- జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలలో 30 నుంచి 40 కేసులలో మల్లెల వీరాంజనేయులు ముద్దాయి
- ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: జిల్లా ఎస్పీ





**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస ఇంటి దొంగతనాల కేసులను ఛేదించి, ప్రధాన నిందితుడైన అంతర్‌రాష్ట్ర గజదొంగతో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఐపీఎస్ వెల్లడించారు. శుక్రవారం ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ప్రభాకర్, రెడ్డప్పలతో కలిసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ధర్మవరం ఇన్‌చార్జ్ డీఎస్పీ నరసింగప్ప పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని విశ్లేషించాయి. శాస్త్రీయ దర్యాప్తు ద్వారా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నాయి. అరెస్టు చేసిన నిందితులు మల్లెల వీరాంజనేయులు ఏ గువ్వ ఏ మధు ఏ వడ్డె రామాంజనేయులు (41), ఎంజీ కాలనీ, ఎర్రగుంట్ల, ధర్మవరం. సాకే నరసింహులు ఏ నరసింహ (30), ఎంజీ కాలనీ, ఎర్రగుంట్ల, ధర్మవరం. దేవరకొండ విజయ్ ఏ విజయ్, ఎర్రగుంట్ల, ధర్మవరం. గుజ్జల నారాయణమ్మ, ఎంజీ కాలనీ, ఎర్రగుంట్ల, ధర్మవరం. నేరాలకు పాల్పడిన విధానం నిందితులు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకునేవారు. ముందుగా రెక్కీ నిర్వహించి, తాళాలు లేదా తలుపులు ధ్వంసం చేసి ఇళ్లలోకి ప్రవేశించి బంగారం, వెండి ఆభరణాలు, నగదు తదితర విలువైన వస్తువులను అపహరించేవారు. నేరాల అమలుకు ఉపయోగించిన ఒక ఆటోను దొంగిలించిన బంగారు ఆభరణాలను వివిధ ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి నగదుగా మార్చుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ప్రధాన నిందితుడి నేర చరిత్ర ప్రధాన నిందితుడు మల్లెల వీరాంజనేయులుపై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆస్తి సంబంధిత అనేక కేసులు నమోదయ్యాయి. ధర్మవరం-1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇతనిపై సస్పెక్ట్ షీట్ నెంబర్.749 కొనసాగుతోంది. గత 25 సంవత్సరాలుగా పాత నేరస్తులతో సంబంధాలు కొనసాగిస్తూ చోరీలకు పాల్పడుతున్న ఈ నిందితుడిపై శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం వన్ టౌన్ టూ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలలో తోపాటు కదిరి ,ములకలచెరువు, ఎన్ పి కుంట, అనంతపురం వన్ టౌన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు అనంతపురం రూరల్, కడప, పులివెందల ,రాయచోటి ,ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలు, కర్ణాటక రాష్ట్రంలోని మధుగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మొత్తం 30 నుంచి 40 కేసులలో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇక సాకే నరసింహులుపై రౌడీ షీట్ నెంబర్.667 అమల్లో ఉందని వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు

**నిందితుల వద్ద నుంచి:** రూ.14.50 లక్షల విలువైన సుమారు 11 తులాల బంగారు ఆభరణాలు వెండి ఆభరణాలు ఇతర కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన రూ.17 లక్షల విలువైన సుమారు 13 తులాల బంగారాన్ని రసీదులను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. వీటితోపాటు ఒక ఆటో నాలుగు సెల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. కేసుకు సంబంధించిన మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు..**

ఇంటి దొంగతనాల నివారణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇళ్లకు ఐరన్ గ్రిల్స్, అలారం వ్యవస్థలు అమర్చుకోవాలి. ప్రయాణాలు లేదా కుటుంబ కార్యక్రమాలకు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలను వినియోగించుకోవాలి. ఇంటిని విడిచి వెళ్లే సమయంలో భద్రతా ఏర్పాట్లను తప్పనిసరిగా పరిశీలించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నగదు, ఆభరణాలను సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలి. కాలనీలు, గ్రామాల్లో నైట్ వాచ్ మరియు కమ్యూనిటీ విజిలెన్స్ వ్యవస్థలను ప్రోత్సహించాలి. ఇళ్ల పరిసరాల్లో సరిపడా లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలి.ప్రజల సహకారం, సాంకేతిక భద్రతా చర్యలు, పోలీసుల సమన్వయంతో ఇటువంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

**పోలీసు బృందానికి ప్రశంసలు..**

వరుస ఇంటి దొంగతనాల కేసులను వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, విలువైన ఆస్తులను రికవరీ చేసిన ధర్మవరం పోలీస్ అధికారులు, ధర్మవరం టౌన్ రూరల్ సిఐలు ప్రభాకర్, రెడ్డప్ప , ఎస్సైలు రాజశేఖర్ ఉమాదేవి వీరేష్ క్రైమ్ సీసీఎస్ , ఎస్ ఓ జి టీ సిబ్బంది, మరియు ప్రత్యేక బృంద సభ్యులను జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో సిఐలు ప్రభాకర్ రెడ్డప్ప ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ వైర్ తెగిపడి గొర్రె మృతి

**అప్రమత్తంగా వ్యవహరించిన గొర్రెల కాపరి -- 150 గొర్రెలను ప్రమాదం నుంచి కాపాడిన పెద్దముని**





**ముదిగుబ్బ,జూన్19. అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలోని పైపేడు గ్రామంలో శుక్రవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో విద్యుత్ తీగ తెగి నేలపై పడటంతో పెద్దమునికి చెందిన ఒక గొర్రె విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గొర్రెలను మేపుతున్న సమయంలో ఈ ఘటనను గమనించిన గొర్రెల కాపరి పెద్దముని వెంటనే అప్రమత్తమై తన మందలో ఉన్న సుమారు 150 గొర్రెలను ప్రమాద ప్రాంతం నుంచి పక్కకు మళ్లించాడు. దీంతో మరింత నష్టం జరగకుండా తప్పించగలిగాడు. అతని చాకచక్యంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ తీగలు తెగి నేలపై పడడం వల్ల పశువులు, ప్రజలకు ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పాతబడిన విద్యుత్ తీగలను వెంటనే తనిఖీ చేసి మరమ్మతులు చేపట్టాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# పట్టణంలో ఎటువంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి

**జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఫైరోజా బేగం**



**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** పట్టణంలో ఎటువంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టి పట్టణ ఆరోగ్యానికి కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫై రోజా తెలిపారు. పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ పైన, త్వరలో జరగబోయే పల్స్ పోలియో ప్రోగ్రాం గురించి, ఈ హెచ్ ఆర్ గురించి, సీజనల్ వ్యాధుల గురించి, హెచ్ఐవి ఎయిడ్స్ గురించి, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి, ఇమ్యునైజేషన్ గురించి, టీబి వ్యాధి తదితర వాటి గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ , జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చెన్నారెడ్డి గారు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి , డివిజన్లోని డాక్టర్స్, హెచ్ఐవి ఎయిడ్స్ హెల్త్ ఎడ్యుకేటర్స్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందికుంట సహకారంతో కదిరి అభివృద్ధి బాటలో పరుగులు

**- ప్రజా సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : పట్టణ టీడీపీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్**

**కదిరి,జూన్19.అక్షర టైమ్స్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని డైమండ్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయని, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. "అభివృద్ధి -- సంక్షేమం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేద కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని అన్నారు. కదిరి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు. "ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే మా లక్ష్యం" అని పేర్కొంటూ, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని డైమండ్ ఇర్ఫాన్ అన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలు అందిస్తున్న ప్రేమ, ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధనకు ప్రజల సహకారం అవసరమని కోరారు.




# ముదిగుబ్బలో ఆ స్థలానికి 22-ఏ నిషేధిత జాబితా నుంచి విముక్తి

- 250కుటుంబాలకు మేలు చేకూర్చేలా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు
- ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవ
- ధర్మవరంలో 'ఒక నెల- ఒక నియోజకవర్గం కార్యక్రమం
- పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పరిటాల శ్రీరామ్

**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండల కేంద్రంలో 250కుటుంబాలకు గత కొన్నేళ్లుగా ఉన్న సమస్యకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో పరిష్కారం లభించింది. గుంజేపల్లి పొలంలోని సర్వే నెంబర్ 905-ఏలోని 3ఎకరాలను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం రోజున ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు సందర్శనలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో కొండయ్య, ధర్మవరం ఆర్డీఓ సువర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిషేధిత జాబితాలో ఉన్న స్థలానికి విముక్తి కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో సుమారు 250మంది 3.28 ఎకరాల స్థలంలో గత కొన్నేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే 22-ఏ జాబితాలో ఉండటంతో ఎలాంటి క్రయ విక్రయాలు జరగడం లేదు. దీంతో 250మంది బాధితులు, పరిటాల శ్రీరామ్ సహకారంతో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆ 3.28 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బాధితులు, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు' కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడడం, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రజల ఫిర్యాదుల పరిష్కార సేవలను వారి ఇంటి వద్దకే చేర్చడం వంటి వాటిని ఈ కార్యక్రమం ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వీటి పరిష్కారం కోసం ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా త్వరితగతిన పరిష్కారం లభించడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం తాజాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం, కోర్టు వివాదాలను తగ్గించడం, ప్రభుత్వ పరిపాలనపై పౌరుల్లో నమ్మకాన్ని పెంచే విధంగా చేస్తోందన్నారు. అదేవిదంగా ముదిగుబ్బ ప్రజలు నీటి సమస్యను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుపోగా అక్కడే వున్న ముదిగుబ్బ ఎంపీడీఓ మరియు ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ కు ముదిగుబ్బలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని పరిటాల శ్రీరామ్ అధికారులకు సూచించడం జరిగింది.






# ఐఐటీలో ఆల్ ఇండియా 1595వ ర్యాంకు సాధించిన రిత్వికకు ఘన అభినందనలు

**- విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించి అభినందించిన టీడీపీ నాయకుడు చినగాని నరసింహ యాదవ్**



**ముదిగుబ్బ,జూన్19.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం వడ్డీ క్రింద తండా గ్రామానికి చెందిన దుంగవత్ రిత్విక, తండ్రి మురళి నాయక్ కుమార్తె, ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 1595వ ర్యాంకు సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నంబర్--3 ఇన్‌చార్జ్ చినగాని నరసింహ యాదవ్ రిత్విక కుటుంబాన్ని వారి నివాసంలో కలిసి అభినందించారు. ఆమె ప్రతిభను కొనియాడుతూ ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో రిత్విక ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడు శంకర్ నాయక్, రామాంజనేయ యాదవ్, చంద్రశేఖర్ నాయక్, గని నాయక్, మోతీలాల్ నాయక్, గోపీనాథ్ యాదవ్, కృష్ణ యాదవ్, రాము తదితరులు పాల్గొని రిత్వికను అభినందించారు.

# మద్యం అమ్మకాల దారులపై దాడులు ఒక వ్యక్తి అరెస్ట్: ఎక్సైజ్ సీఐ చంద్రమణి



**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** అనంతపురం ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు, అనంతపురం ఈఎన్ఎఫ్టి టీం వారు ధర్మవరం మండలంలో మద్యం అమ్మకం మద్యం దారులపై దాడులు నిర్వహించడం జరిగిందని ధర్మవరం బ్రుహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ బెల్ట్ షాపు ల పై జరిపిన దాడులలో 1 కేసుల నమోదు కాగా అందులో వక వ్యక్తిని అరెస్ట్ చేసి, వారి నుంచి 10 మద్యం బాటిల్ స్వాదీనం చేసుకోవాడమైనది అని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించు చుండగా ముగ్గురిని పై కేసులు కట్టి చర్యలు తీసుకోవడమైనది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతో మంచి సేద్యం.. : ఏడిఏ.లక్ష్మనాయక్



**ధర్మవరం,జూన్19.అక్షర టైమ్స్:** రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతో మంచి సేద్యం అవుతుందని ఏడిఏ లక్ష్మానాయక్ తెలిపారు.ధర్మవరం ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణం నందు ప్రకృతి వ్యవసాయం , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పీఎండిఎస్ లో భాగంగా విత్తనాలకు పెల్లటైజేషన్ చేయడం పై ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, సీడ్ డైరెక్టర్ కాటమయ్య మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కు హాజరైన మండల స్థాయి మరియు డివిజన్ స్థాయి అధికారులు ప్రకృతి వ్యవసా పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి లక్ష్మనాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులందరూ ఆచరించవలసిందిగా వారు తెలిపారు. మధ్యాహ్నం గొట్లూరు గ్రామంలో రైతు పోతులయ్య పొలంలో ఆముదము ,అలసందలు, సద్దలు ,మొక్కజొన్నలను పిఎండిఎస్ లో పిలేటి శేసన్ చేసి విత్తడం జరిగింది అని తెలిపారు. ఇందులో భాగంగా విత్తనాలను ఘనజీవామృతంతో శు ద్ధిచేసి బంకమన్ను , ఘనజీవామృతం లతో నాలుగు లేదా ఐదు పొరలుగా తయారు చేయడం జరుగుతుంది అని తెలిపారు. చివరిగా బూడిదతో కోటింగ్ చేసి ఆరబెట్టడం జరిగినది అని, ఆరబెట్టిన విత్తనాలను పొలంలో చల్లడం జరుగుతుంది అని తెలిపారు. దీనివల్ల విత్తనం వర్షాలు పడిన వెంటనే నీటిని పీల్చుకొని మనకెత్తుతుంది. దీనివల్ల భూమి వాతావరణంలో పచ్చదనము పెంచడం జరుగుతుంది అని తెలిపారు. నేల కొతకు గురి కాకుండా కాపాడడం జరుగుతుంది. వర్షం నీళ్లు పడిన చోటనే భూమి లోనికి ఇంకుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఏఈఓ అశ్విని విహెచ్ఎ ఆశాజ్యోతి ప్రకృతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదినారాయణ ఉగ్ర నరసింహ పకీరప్ప ఆదినారాయణ బి టి యం ప్రతిభ రైతులు పాల్గొన్నారు.

# రాళ్ల అనంతపురంలో పీఎండీఎస్ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల మనోహర్

- వర్షాలకు ముందే పొడి నేలలో విత్తనాలు విత్తే పద్ధతిపై అవగాహన కార్యక్రమం
- రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి : తుమ్మల మనోహర్





**ముదిగుబ్బ,జూన్19.అక్షర టైమ్స్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ముదిగుబ్బ మండలంలోని రాళ్ల అనంతపురం గ్రామంలో, రాళ్ల అనంతపురం తండా సమీపంలోని రైతు గోపాల్ రెడ్డి పొలంలో పొడి నేలలో విత్తనాలు విత్తే విధానం (పీఎండీఎస్)పై ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాధార వ్యవసాయ ప్రాంతాల్లో పొడి నేలలో విత్తనాలు విత్తే పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగకరమని, ఈ విధానం ద్వారా తొలి వర్షాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని ఆయన సూచించారు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులకు పీఎండీఎస్ విధానంలోని ప్రయోజనాలు, విత్తనాల ఎంపిక, భూసిద్ధీకరణ, పంటల నిర్వహణ తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం అధికారులు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తుమ్మల మనోహర్ పేర్కొన్నారు.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు







సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

**4 / 5**

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

# ముదిగుబ్బలో 22-ఏ నిషేధిత జాబితా నుంచి స్థలానికి విముక్తి

- 250 కుటుంబాలకు ఊరట.. కలెక్టర్ ఉత్తర్వులు --
పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవ
- ముదిగుబ్బ మండల కేంద్రంలోని సుమారు 250 కుటుంబాలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందిగా మారిన భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది
- తుమ్మల మనోహర్ సమక్షంలో ఉత్తర్వులు జారీ.. బాధితుల్లో ఆనందం






**ముదిగుబ్బ,జూన్19.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలం,గుంజేపల్లి పొలంలోని సర్వే నెం. 905-ఏలో ఉన్న 3.28 ఎకరాల భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో ఆ భూమిలో నివసిస్తున్న 250 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో కొండయ్య, ఆర్డీఓ సువర్ణ, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, ముదిగుబ్బ మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిగుబ్బకు చెందిన బాధిత కుటుంబాలు తమ సమస్యను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ప్రత్యేక చొరవతో కలెక్టర్‌కు వినతి అందజేశారు. సమస్యపై స్పందించిన కలెక్టర్ సంబంధిత భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకత పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా శాశ్వత పరిష్కారాలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అదేవిధంగా ముదిగుబ్బలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకురాగా, అక్కడే ఉన్న ఎంపీడీఓ మరియు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్‌కు వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీంతో నీటి సమస్య పరిష్కారంపై కూడా ఆశలు చిగురించాయి.

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## నల్లచెరువు మండలం, తలమర్లవాండ్లపలి ఆర్.ఎస్.కె పంచాయతీలోని వనంవారిపల్లి లో పీఎండిఎస్ ప్రోగ్రామ్




**నల్లచెరువు,జూన్19.అక్షర టైమ్స్:** రాష్ట్రంలో ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుంది ఈ తక్కువ వర్షపాతం లో రైతు సోదరులు పంటలను సాగు చేసుకుని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో విత్తన గుళికల ద్వారా సాగు చేయాలని కోరుతున్నాము ఈ విత్తన గుళికల ద్వారా సాగు చేయడం వల్ల వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ (రావీణా) పద్ధతి ద్వారా గ్రామాల లోని రైతులందరూ తమ పొలాలలో 30 రకాల విత్తనాలను సాగు చేసుకోవడం ద్వారా భూమి పచ్చదనంతో కప్పి ఉంచడంతో భూమిలోని తేమశాతం తగ్గకుండా ఉండి సాధారణ దిగుబడి రావడానికి అవకాశం ఉంటుంది. గ్రామాలలోని బీడు భూములలో 30 రకాల విత్తనాలను విత్తన గుళికలుగా మార్చి చల్లుకోవడం వల్ల అత్యల్ప వర్షపాతం లో కూడా ఈ విత్తనాలు మొలకెత్తి భూమిని ఎండ తగలకుండా కప్పి ఉంచి సాధారణ దిగుబడితో రైతులకు ఆదాయాన్ని చేకూర్చే అవకాశం ఉంది. ఈ 30 రకాల విత్తనాలను ద్రవ జీవామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతము బంకమన్ను బూడిద లను కలపడం వల్ల విత్తన గుళికలు తయారవుతాయి. పీఎండిఎస్ ప్రయోజనాలు నేలలో సేంద్రీయ కార్బన్ పెరుగుతుంది, జీవ వైవిధ్యం మెరుగుపడుతుంది, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది, కలుపు మొక్కలు తగ్గుతాయి, చీడపీడలు తగ్గుతాయి, పశువులకు పచ్చిమేత లభిస్తుంది, పంట నష్టం తగ్గుతుంది.కాబట్టి రైతులందరూ ఈ విత్తన గుళికలను తమ బీడు పొలాలలో వేసుకొని సాగు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడానికి అవకాశం ఉంది కాబట్టి రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నారాయణ నాయక్, డీపీఎం(ఘాజచీఖీ)- లక్ష్మా నాయక్, మండల రెవెన్యూ అధికారి - రవి నాయక్ మండల అభివృద్ధి అధికారి - అశోక్ కుమార్ మండల డిప్యూటీ అధికారి - బాబూరావు మండల వ్యవసాయ అధికారి - బి లక్ష్మీ ప్రియగ ఏపీవో మంజునాథ్, వెటర్నరీ డా" మల్లికార్జున్,ఏపీఎం సీసీ హనుమతు, ఎఫ్పివోఎస్,రైతు సేవ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రకృతి వ్యవసాయ డెమో నిడిగల్లులో




**తాడిమర్రి,జూన్19.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం క్షేత్రస్థాయి ప్రకృతి వ్యవసాయం పద్ధతుల పైన పిఎండిఎస్ డ్రాప్ ప్రూఫ్ మోడల్ ఏ వన్ ఏ టు ఏ త్రీ మోడల్స్ పైన విస్తృతస్థాయిలో మండల స్థాయి అధికారులైన మండల రెవెన్యూ అధికారి శ్రీమతి రెడ్డి లక్ష్మి ఎంపీడీవో రంగారావు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఏపీఎం సాంబశివుడు శాఖ మండలాధికారులు హార్టికల్చర్ ఉద్యానవన శాఖ మొదలుకు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన విత్తన గుడికి కరణ పేల్లెటైజేషన్ విత్తన శుద్ధి చేయడము విత్తన శుద్ధి చేసిన విత్తనాన్నే పిఎండిఎస్ పద్ధతిలో భూమిలో విత్తె విధానాన్ని చేసి చూపించడమైనది తద్వారా వివిధ శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వారి వారి శాఖల నుండి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ భూములు దేవాదాయ భూములు ఆయకట్టు ఫారెస్ట్ భూములు మొదలగు తనలో పిఎండిఎస్ కానీ ప్రూఫ్ మోడల్స్ గానీ వేసుకుని ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులను తట్టుకొని దళితులు ల్యాబ్ సాటిగా వ్యవసాయం చేసుకోవాలని తెలియచేయడమైనది అందులో వెలుగు శాఖ ద్వారా మహిళా గ్రూపుల లీడర్లు మహిళా గ్రూపుల సభ్యులు గ్రామాల్లో మహిళా రైతులకు అవగాహన కల్పించి ఎక్కువమంది కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రెడ్డి లక్ష్మి,మండల పరిషత్ అధికారి రంగారావు,మండల వ్యవసాయ అధికారిశేకర్ నాయక్,ఏపిఎం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నారాయణప్ప రామాంజనేయులు నబి రసూల్ మహిళా రైతులు విస్తీర్ణ అధికారి వైష్ణవి 10 రైతు సేవా కేంద్రాల అధికారులు అందరూ పాల్గొనడం అయినది,వీరందరికీ రేపటినుండి గ్రామాల్లో వార్డు స్థాయి వరకు రైతులకు అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో 300 నుండి 500 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ చేయించాలని ఆదేశించడం అయినది ఆదేశించడం అయినది.

## పిన్న దరి గ్రామంలో ఏర్పాటు చేసిన టీబీ ముక్త్ భారత్ వైద్య శిబిరం



**తాడిమర్రి,జూన్19.అక్షర టైమ్స్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు టిబి ముక్తభారత్ లో భాగంగా 2030 నాటికి క్షయ వ్యాధి రహిత సమాజం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల మేరకు తాడిమర్రి ప్రాథమికఆరోగ్య పరిధి లో గల పిన్నదరి , గ్రామంలో మొబైల్ హ్యాండిల్ డిజిటల్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ హరిత ఆదేశాల మేరకు మరియు వైద్య సిబ్బంది మరియు క్షయ వ్యాధి సిబ్బంది ఆధ్వర్యం లో క్షయ వ్యాధి పై అవగాహన, మరియు క్షయవ్యాధి సోకే అవకాశం ఉన్నవారికి ఉచితంగా మొబైల్ హ్యాండిల్ డిజిటల్ ద్వారా 93 మందికి తీయబడింది, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే క్షయవ్యాధిని పూర్తి నిర్మూలించవచ్చు ఇందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయితే, ఉచితంగా ఆరు నెలల పాటు మందులు మరియు పోషకాహారమ ఇవ్వబడును,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామ్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు జానకి రాము ,సుభాషిణి,విజయలక్ష్మి, ముబీన్తాజ్, రేణుక,ఏ న్ ఎం తులసమ్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్వేష పూరిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

వైసీపీ ప్రణీత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకుల డిమాండ్



**కదిరి,జూన్19.అక్షర టైమ్స్:** రాజకీయ విమర్శల పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన వైసీపీ ప్రణీత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా, రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాల్సిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోందన్నారు. తనకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పి. సల్మాన్ ఖాన్, నాగురి వినీత్ రెడ్డి, హైదర్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. విద్వేష వ్యాఖ్యలకు అడ్డుకట్ట వేయాలి.. శాంతియుత రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి అని టీడీపీ నేతలు నినదించారు.